


# నవభూమి

## జిల్లా అనుబంధం

27 ఆగస్టు,2025 బుధవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in





## సమస్యలు లేని బెండాలపాడుగా
# తీర్చి దిద్దండి

- ❑ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- ❑ 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**చంద్రుగొండ ఆగస్టు 26 నవభూమి:** ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి రానున్న క్రమంలో సమస్యలు లేని బెండాలపాడు గ్రామంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే బెండాలపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం ప్రారంభోత్సవానికి నిర్మించనున్న పైలాన్ పనులు స్పీడప్ చేయాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు, కరెంట్, డ్రైనేజి, తాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పించాలని ఆయా శాఖ ఆఫీసర్లకు సూచించారు. పూర్తైన ఇందిరమ్మ ఇండ్లకు రంగులు వేసి లోగో పెట్టాలని తెలిపారు. అనంతరం అయ్యన్నపాలెం గ్రామంలో హెలిప్యాడ్, దామరచర్ల గ్రామంలో సభా స్థలం ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిడిఓ అశోక్, మిషన్ భగీరథ, కరెంట్ ఏఈ లు సాయికృష్ణ, నర్సింహారావు, నాయకులు కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, రమణ, తదితరులు ఉన్నారు.

## గుండాలలో రైతున్నలకు
# యూరియా కష్టాలు

- ❑ రాత్రి సొసైటీలోనే నిద్ర చేసిన రైతులు
- ❑ ఆరు బైట కటిక చీకట్లో రాత్రి అంత అక్కడే పడుకున్న రైతులు





**గుండాల ఆగస్టు 28 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో కోపరేటివ్ సొసైటీలో యూరియా కోసం రైతులు సోమవారం రాత్రి సొసైటీ ఆవరణంలోనే నేలపై కటిక చీకట్లోనే పడుకున్నారు. రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. తెల్లారింది మొదలు యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. పనులన్నీ వదులుకొని కుటుంబ సమేతంగా వచ్చి గంటల తరబడి క్యూ లైన్ లో నిలుచున్న యూరియా దొరకడం కష్టంగా మారింది. ప్రస్తుతం వరి నాట్లు పూర్తయ్యాయి. మొక్కజొన్నకు రెండో దఫా యూరియా వేసే సమయం వచ్చింది. దీంతో గుండాల మండల కేంద్రంలోని సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం పొద్దున్నే లేచి కడుపు మాడ్చుకొని వచ్చి పరుగులు పెడుతూ బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. ఇలా నెల నుంచి కొంతమంది రైతులు తిరుగుతున్న యూరియా దొరకడం గగనంగా మారిందని, పంటలకు యూరియా వేసే తరుణంలో ప్రభుత్వం నిబంధనలు విధించి ఒక రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం ఏంటని రైతులు మండిపడుతున్నారు. మండలానికి సరిపడా యూరియా అందించి రైతులు సాగు చేసిన పంటలను కాపాడుకునేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది సొసైటీ డైరెక్టర్ లు అధిక రేట్లకు వ్యాపారులకు దొంగ చాటున బ్లాక్ మార్కెట్ లో కూడా అమ్ముతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎమ్మెల్యే
# కూనంనేని ఆగ్రహం

- ❑ ఆస్పత్రి నిర్వహణ, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే




**కొత్తగూడెం ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రి ప్రాంగణానికి ఆకస్మికంగా చేరుకున్న ఆయన ఆస్పత్రి వరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి ఆస్పత్రి నిర్వహణా లోపంపై మండిపడ్డారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పలు మార్లు హెచ్చరించానని, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి పద్ధతుల్లో ఉండటం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వద్దతి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. సిబ్బంది పనితీరు, పద్ధతుల వలన చెడ్డపేరు వస్తుందని, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చిన్న చిన్న కేసులను కూడా ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని, జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను వేరే ప్రదేశాలకు రిఫర్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఇక్కడి సిబ్బంది రోగులకు వైద్యం అందించాలికదా, వైద్య సిబ్బంది, మందులు, వైద్యపరికరాల కొరత లేనప్పుడు ఎందుకు రిఫర్ చేస్తున్నారని నిలదీశారు. వైద్యవృత్తికి కట్టుబడి సేవాదృక్పదంతో పనిచేయాలని, మొక్కుబడి ఉద్యోగాలు చేస్తామంటే చర్యలు తప్పవన్నారు. ఇకనైనా వద్దతి మార్చుకొని పనిచేయాని, ఉద్యోగుల పనితీరు, ఆస్పత్రి నిర్వహణలో లోపాలు పునరావృతమైతే చర్యలకు సిఫారసు చేస్తానన్నారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఎస్ కె ఫహీమ్, గెడ్డాడు నగేష్, కేశవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ, సతీష్ బాబు, నర్సింహా, అజీజ్, నీడల సుధాకర్ తదితరులు వున్నారు.

## ప్రజల ప్రాణాలను కాపాడేందుకు
# కలిసి శ్రమిద్దాం

- ❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించండి: కార్పొరేటర్ షేక్ మక్బూల్



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 26:** వినాయక చవితి పురస్కరించుకొని మట్టి వినాయకుని ప్రతిమలకు పూజలు చేసి పర్యావరణం పరిరక్షణకు పాటుపడాలని 23వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ సూచించారు. మంగళవారం ఖమ్మం నగరం 23వ డివిజన్లో మట్టి వినాయక ప్రతిమలను ముస్తఫా నగర్ శాంతినగర్ విద్యానగర్ ప్రాంతాలలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం మట్టి వినాయకుడి ప్రతిమలను పూజించాలని సూచించారు. ప్రజలందరికీ గణనాధుని యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అదేవిధంగా డివిజన్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ వెంకటనారాయణ నాయకులు లాల, శ్రీనివాస్, రామ్ రెడ్డి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాల తయారీ



**ఖమ్మం నవభూమి ఆగస్టు 26:** స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ నందు విద్యార్థులు మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వారి సృజనాత్మకత, నైపుణ్యాలు ప్రదర్శించారు. విద్యార్థులలో మట్టి వినాయకుడిని తయారు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణ సృజనాత్మక విలువలు పెంపొంది కళా నైపుణ్యాల అభివృద్ధి సాంప్రదాయ విలువలను నేర్పడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, విద్యార్థులు మట్టితో వినాయకుడు విగ్రహాలను తయారు చేయడం ద్వారా పకృతితో అనుబంధాన్ని పెంచుకోవడం కాకుండా పర్యావరణహితమైన పద్ధతులను నేర్చుకుంటారు అని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్ తెలిపారు. డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ మట్టి వినాయకుడిని తయారు చేయడం వల్ల రంగుల కలుషితమైన ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం తగ్గి పర్యావరణ మేలు జరుగుతుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కొనుగోలు చేయటం కంటే మట్టి వినాయకుని ఇంట్లో తయారు చేయడం తక్కువ ఖర్చుతో కూడుకున్నదని వివరించారు. కార్యక్రమంలో స్కూల్స్ డి.జి .యం. చేతన్ మాథుర్, ప్రిన్సిపల్స్ టీ.ఎల్.యన్. శర్మ, నాగ ప్రవీణ,వైస్‌ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి, డీన్స్,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

# గంజాయి కేసులో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్: ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి

**ఖమ్మం క్రైం, నవభూమి ఆగస్టు 25 :** గంజాయిని రవాణా చేస్తూ పట్టబడిన ఇద్దరు నిందుతులపై కూసుమంచి పోలీసులు పీడీ యాక్ట్ అమలు చేసినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మందపల్లి గ్రామము చిన్నకోడూరు మండలం సిద్ధిపేట జిల్లాకు చెందిన పల్లపు రఘు ప్రస్తుతం బుద్ధనగర్, బోడుప్పల్, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు అతనితోపాటు వెంకటాద్రిపాలెం గ్రామం, మిర్యాలగూడెం మండలం, నల్లగొండ జిల్లా చెందిన మహమ్మద్ ఖాజా పాషాలు 2025 ఫిబ్రవరి 24న రాత్రి చేగొమ్మ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా కూసుమంచి వైపు నుండి అనుమానస్పదంగా వస్తున్న కారులో తనిఖీ చేయగా 89లక్షల విలువ గలసుమారు 179కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తునట్లు గుర్తించి అరెస్టు రిమాండ్ తరలించారు. మంగళవారం నిందుతులపై అమలు చేసిన పీడీ యాక్ట్ పత్రాలను కూసుమంచి ఇన్స్పెక్టర్ సంజీవ్ నెలకొండపల్లి ఎస్సై సంతోష్ అందజేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించారు

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

**(1వ పేజీ తరువాయి)** తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు.జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ




శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

- కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- దామరతోగు గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం
- గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే

**గుండాల ఆగస్టు 26 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం పరిధిలో గల రైతు వేదిక నందు నూతన రేషన్ కార్డులు 847 మంది లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నే రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, గత ప్రభుత్వం పేదల గురించి చేసింది ఏమీ లేదని ఈ సందర్భంగా తెలియపరిచారు. కానీ మీరు ఎంచుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేదలు ఆకలితో ఉండకూడదు అని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మండలంలోని 847 రేషన్ కార్డుల వారు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు లేని వారికి మరియు కొత్తగా పేర్లను చేర్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులు పూర్తి చేసుకోవాలని నాలుగు విడతలుగా మీ అకౌంట్లో డబ్బు మంజూరు అవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయనటువంటి గొప్ప సాహసోపేత నిర్ణయం రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుడికి ఆరు కిలోల సన్న బియ్యం పథకం అమోఘమైనదని ఈ సందర్భంగా తెలియపరుస్తూ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్ళడం కోసం వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన మహిళలు లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీ ఇందిరమ్మ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 20 లక్షల రూపాయల వ్యయంతో దామరతోగులో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. దామరతోగు గ్రామపంచాయతీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రానికి చాలా దూరంలో ఉన్నటువంటి దామరతోగు పంచాయితీ. యొక్క పంచాయతీ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి వహించాలని అధికారులకు సూచించారు. పిఆర్ రోడ్డు నుండి నాగారం గ్రామానికి 1.50కోటీ రూపాయలు విలువ చేసే బీటీ రోడ్డు శంకుస్థాపన, మోదుగులగూడెం నుండి సజ్జల బోడు వరకు




2కోట్ల 40లక్షల విలువ చేసే బీటీ రోడ్డు శంకుస్థాపన, దామరతోగు మరియు లింగగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాల ఓపెనింగ్ (40లక్షలు ) దామరాతోగు గ్రామంలో ఎస్టీ కాలనీ మరియు యస్సి కాలనీ లో 20లక్షల విలువ చేసే సిసి రోడ్లు ఓపెనింగ్ చేశారు. పడుగొనిగూడెం గ్రామ పంచాయతీ నాగారం గ్రామంలో 10లక్షల విలువ చేసే సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కె రషీద్ గారు, ఎంపిడిఓ బాలరాజు, ప్రభుత్వ అధికారులు, పొంగులేటి పాయం యువసేన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఖదీర్, మండల అధ్యక్షులు ముత్యమాచారి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధార అశోక్, వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, సీనియర్ నాయకులు పొంబోయిన ముతయ్య, గుండాల మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కిరణ్ మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

### త్రివేణిలో మదర్ తెరిసా ఛారిటబుల్ కార్యక్రమాలు




**ఖమ్మం నవభూమి ఆగస్టు 26:** మిషనరీస్ ఆఫ్ చారిటీస్ స్థాపించి దీనులకు సేవ చేసిన భారతరత్న మదర్ తెరిసా జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో విద్యార్థులు తెచ్చిన పళ్ళు , బ్రెడ్, బిస్కెట్స్ మొదలైన వాటన్నిటిని ఒకచోట చేర్చి ఖమ్మం నగరంలో గల వివిధ అనాధ శరణాలయాలకు వృద్ధాశ్రమాలకు పంపించడం జరిగింది. ఇక్కడ విద్యార్థుల ద్వారా సేకరించబడిన పండ్లు ఇతర ఆహార పదార్థాలను వృద్ధులకు పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ చెప్పే మాటలు కంటే చేసే పనుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సాయం చేయాలనేటువంటి మాటలతో కాక చేతలలో దానిని చూపించాలని విద్యార్థులు మానవ సేవను అలవాటు చేసుకున్నట్లయితే అది మాధవ సేవ అని అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలని దీనుల పట్ల జాలి దయ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చారిటీలో భాగంగా జై జవాన్ జై కిసాన్ కార్యక్రమానికి గవర్నర్ గారికి ఒక లక్ష రూపాయలు విరాళం అందచేసిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు గారు పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలి

### గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ హర్షించదగిన విషయం

### యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి పవన్ కళ్యాణ్



**గుండాల ఆగస్టు 28 నవభూమి:** గణేష్ మండపాలకు ఉచిత కరెంటును అందించాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగినదని కాంగ్రెస్ పార్టీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వాహకులు వినాయక నవ రాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను, కులాలను సమానంగా చూస్తుందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గణేష్ నిమజ్జనానికి సరైన ఏర్పాట్లు చేసేది కాదని, ఎన్నో ఇబ్బందులకు గురి చేసేదన్నారు. తమ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ ను అందజేయడం గొప్ప నిర్ణయమన్నారు.

# విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

## ఎస్‌జెకె ఎమ్ కళాశాల డైరెక్టర్ దండెం










**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 26:** విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి విద్యతో ఉన్నత శిఖరాలు సాధించ వచ్చునని ఎర్రుపాలెం సర్దార్ జమలా పురం కేశవరావు జూనియర్ కాలేజీ డైరెక్టర్ దండెం సత్యనారాయణ రెడ్డి అన్నారు.ఏర్పాటు చేసిన కార్యక్రమం జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్య క్రమాన్ని జమలాపురం బాలాజీ భవనం నందు మంగళవారం ఘనంగా నిర్వ హించారు.కళాశాలనుండి వివిధ పోటీ లలో ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థు లను ఈ సందర్భంగా సన్మానించారు. కాలేజీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమలాపురం,రేమిడి చర్ల ఉన్నత పాఠశాల హెచ్ఎంలు జ్యోతి శ్రీ, శ్రీనివాసరావులు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ విద్యను అభ్యసించాలన్నారు. మండల కేంద్రంలో మంచి వాతావరణంలో కళాశాలను నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దుతున్న ఎస్జెకెఎమ్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మిరియాల శ్యాంప్రసాద్,నాగి రెడ్డి సౌజన్య రమేష్,ఎర్రబోలు నాగేశ్వర రావు,సామినేని గిరిధర్,గోపి(బిండీ) సత్యనారాయణ,ఆకుల రవి,ఐలూరి శ్రీనివాస్ రెడ్డి,సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలేదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ■ సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్





**పాల్వంచ ఆగస్టు 26 నవభూమి ప్రతినిది:** ప్రజలెదుర్కుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ పరిధి లోని పలు ప్రాంతాల్లో సిపిఎం బృందం విస్తృతంగా పర్యటించింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవభరత్, గాంధీ నగర్ లలో ప్రజా సమస్యల పై సీపీఎం నేతలు సర్వే నిర్వహించడం జరిగిందని, ప్రజలు స్థానికంగా మంచినీళ్లు సమస్యతో బాగా ఇబ్బంది పడుతున్నారని, రోడ్లు డ్రైనేజీలు కూడా సరిగా లేవని, మిషన్ భగీరథ నీళ్లు ఇస్తామని పైప్ లైన్ కొంతవరకు వేసి, పైప్ లైన్ లో కూడా మంచినీళ్లు భగీరథ నీళ్లు వచ్చేటట్లు చేయకుండా అలాగే మరికొన్ని బజార్లకు పైప్ లైన్లు కూడా లేకుండా ఉన్నాయనీ తెలిపారు. అందువల్ల తక్షణమే ఈ మిషన్ భగీరథ పైప్ లైన్స్ ఏవైతే ఉన్నాయో వాటిని తక్షణమే పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నవభారత్ గాంధీనగర్లో మంచినీళ్ల సరఫరా వచ్చేటట్టు చేయాలని అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డ్రైనేజీలు కూడా తీయాలని అలాగే రోడ్లు కూడా వేయాలని డ్రైనేజీ లేని దగ్గర డ్రైనేజీలు కట్టించాలని పారిశుధ్యం శుభ్రత పాటించెల ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అధికారులను డిమాండ్ చేశారు. స్తానిక సమస్యలు పరిష్కరించక పోతే ఆందోళనకు చేస్తామని హెచ్చరించారు. తుఫాన్ వల్ల వర్షం నిరంతరం పడుతుందని ప్రజలు రోగాల బానే పడేవిధంగా వాతావరణం ఉందని అన్నారు వాతావరణం తట్టుకునే శక్తి ప్రజలకు కల్పించేలా రక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు ప్రభుత్వం వెంటనే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మెడికల్ క్యాంపు నిర్వహించాలని ఆనారోగ్యంగా ఉన్నవారికి గుర్తించి వైద్యం సకాలంలో అందేలా మెరుగైన వైద్యం అందరికీ అందేలా చేయాలని మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మందాలపు జ్యోతి. అన్నవరపు సత్యనారాయణ. జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ పట్టణ కార్యదర్శి పొద్దున తులసిరామ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే సత్య.పట్టణ కమిటీ సభ్యులు బి కాంతి బి మాధవి పార్టీ సభ్యులు పద్మ అపర్ణ మెరి సోమలింగం సునీత తదితరులు పాల్గొన్నారు

# సివిల్ కోర్టు జడ్జిగా నియమితులైన బిందుకి ఘనంగా సన్మానం

### ■ శుభాకాంక్షలు తెలిపిన మాదిగ జేఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు

**మణుగూరు ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి జిల్లా న్యాయవాది కాటూరు సంజీవరావు కుమార్తె ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జడ్జి నియామకాల ఫలితాలలో హైదరాబాద్ లోని సివిల్ కోర్టులో జడ్జిగా నియామకం పొందిన కాటూరి బిందు ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, ఇంకా అనేక ఉన్నత పదవులు అధిరోహించాలని కోరిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాస్, నాగేశ్వరరావు, జనార్దన్ రావు, రవి, ఇస్తారయ్య, రమేష్, జి లక్ష్మణ్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువు రుణం తీర్చలేనిది

### - రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతిఒక్కరికీ ఆదర్శం - ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్



**ఖమ్మం, ఆంధ్రభూమి ఆగస్టు 26 :** ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువుల రుణం ఎప్పటికీ తీర్చలేనిదని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డోలీ రాజనర్సయ్య 86వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఖమ్మం ఖానాపురం హవేలీ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ మాట్లాడుతూ. నిరంతరం ప్రజలతో కలిసి ఉంటే వృద్ధాప్య ఛాయలు రావు అంటూ రిటైర్డ్ తర్వాత కూడా వ్యాయామం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దరిదాపుల్లోకి కూడా రావని ఇప్పటి తరానికి గురువర్యులు 86 ఏళ్ల డోలి రాజనర్సయ్య ఆదర్శంగా నిలుస్తున్నారని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ పేర్కొన్నారు. తన గురువు అయిన రాజనర్సయ్య ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, నిత్యం వాకింగ్ చేస్తూ ఫిట్నెస్ గా ఉంటున్నారన్నారు. తాను ములుగు జిల్లా వెంకటాపురంలో రాజనర్సయ్య వద్ద చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. తమలాంటి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దినందుకు గురువును ఆయన కొనియాడారు. డోలీ రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతి ఒక్కరిరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్ ఆలేటి శ్రీనివాసరావుతో పాటు సుమారు 100 మంది వాకర్స్ పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ వద్ద మొక్కలు నాటారు.

## తల్లాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ తెరిసాజయంతి వేడుకలు

**తల్లాడ, నవభూమి ఆగస్టు 26:** తల్లాడ మండలంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో గల మదర్ తెరిసా విగ్రహానికి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోదూరు నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒక చిన్న పాప తోటి కేక్ కట్ చేపించారు. సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ మాట్లాడే పెదవుల కన్నా,సహాయం చేసే చేతులు మిన్న మదర్ తెరిసా ఎప్పుడు అంటుంటారని మనం అదేవిధంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేసే విధంగా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో మనకు చేతనైనంత వరకు సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకుని ఇతరులకు సహాయం చేయాలని, ఈ సందర్భంగా ఆయన చెప్పడం జరిగింది. ఈ



కార్యక్రమంలో జెడ్ సిబెల్లంకొండ ఆంజనేయులు, డీసీ దగ్గర రాజశేఖర్ రెడ్డి, ట్రెజరర్ అనుములు సర్వేశ్వరరావు, మాజీ సెక్రటరీ శీలం వెంకటరెడ్డి, మాజీ ట్రెజరర్ కడికి వెంకటేశ్వర్రావు, దేవి శెట్టి వెంకన్న, చిట్టెం నరసరావు, కేతేపల్లి భాస్కరరావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ విమర్శ
- పేదలతో కలసి పాల్వంచలో డబుల్ బెడ్రూమ్స్ సందర్శన







**పాల్వంచ ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తో పాటు జిల్లా పట్టణ నాయకత్వం పాల్వంచ లో సుడిగాలి పర్యటన చేశారు. సిపిఎం బృందం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశీలించారు. అనంతరం ప్రదర్శనగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు వెళ్లి స్థితిగతులను అధ్యయనం చేశారు .ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటం వల్ల గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్లు కట్టి ఇస్తానన్న ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లను మధ్యలోనే కట్టకుండా ఆపేసిన ప్రభుత్వం, నేటికి సుమారు ఐదు యేళ్ళు గడుస్తున్న ఒక్కటి కూడా పేదలకు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అనేక మంది సొంత ఇండ్లు లేని వారు ఉన్నప్పటికి ప్రభుత్వం మాత్రం జిల్లాకు మూడువేల ఇల్లులు మాత్రమే కేటాయించిందన్నారు. ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అందుకే పేదలు బుద్ధి చెప్పారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ డబల్ బెడ్రూంలో పునర్నిర్మాణం చేపట్టలేదన్నారు. ,పేదల కోసం కట్టించాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను శిథిలావస్థకు చేరడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన విమర్శించారు . అర్హులైన అందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు లేని పేదలను పరిశీలించి అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని సుదర్శన్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల కోసం సిపిఎం పార్టీ సర్వే చేసిన సమయంలో పాల్వంచలో డబల్ బెడ్రూంలో ఇంకా పూర్తి కాలేదున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. పాల్వంచ పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలపై అధ్యయనం చేయడానికి సిపిఎం ప్రతినిధి బృందం అన్ని ప్రాంతాల్లో తిరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్య ధోరణితో ఉంటే గత ప్రభుత్వానికి కట్టిన గతి, ఈ ప్రభుత్వాలు కూడా పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళలను వెంటాడి మరి ఆర్థికంగా ఇబ్బందులను గురి చేస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

మైక్రో ఫైనాన్స్ వల్ల మహిళల ఇబ్బందులు గురవుతున్నారని వారానికి నెలకు కిస్తీలు కట్టే విధంగా మైక్రోఫైనాన్స్ టీలు వసూలు చేస్తూ పేద మహిళల పట్ల హార్దిక దోపిడీకి దిగుతున్నారని కుటుంబాల మధ్య ఘర్షణ సృష్టించి రోడ్డున పాలు చేస్తున్నారని సిపిఎం ప్రతినిధి బృందానికి మహిళలు సమస్యలు విన్నవించుకున్నారుదీంతో స్పందించిన అయన మాట్లాడుతూ ఎవరైనా ఆర్థిక ఇబ్బందులకు వెంటాడి వేధిస్తున్నట్లు చేస్తే సిపిఎం నాయకత్వం దృష్టికి తీసుకురావాలని వెంటనే ఆ సంస్థల పట్ల కఠిన చర్యలు తీసుకునేలా ప్రయత్నం చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నవరపు సత్యనారాయణ మందలపు జ్యోతి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ పట్టణ కార్యదర్శి పొదిల తులసీరామ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కే సత్య పట్టణ కమిటీ సభ్యులు కాంతి మాధవి పార్టీ సభ్యులు సునీత పద్మ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు

- చోరీ కేసుల ఛేదనలో పురోగతి
- త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడిపితే కేసులు నమోదు
- పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్





**ఖమ్మం క్రైం నవభూమి, ఆగస్టు 26 :** వినాయక నవరాత్రి ఉత్సావాల సందర్భంగా ప్రజా భద్రతతో పాటు ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా అధికారులందరు సమష్టిగా కృషిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు. పోలీస్ కాన్ఫిరెన్స్ హాలో మంగళవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల ప్రతిష్ఠాపన మొదలు నిమజ్జనోత్సవం వరకు ఎక్కడ చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఉత్సవాల్లో భక్తులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలకగకుండా విధిగా మండపాలను సందర్శించి నియమనిబంధనలు పాటించేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడానికి సన్నద్ధమై ఉండాలని అన్నారు. విజుబుల్ పోలీసింగ్ కు తగిన ప్రాధాన్యతను ఇవ్వడంతో రాత్రివేళ్లలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై డివిజన్ స్థాయి అధికారులు విధిగా సమీక్షించాలని , ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం అలవారుచుకోవాలని పోలీసు అధికారలకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో నేరాల రేటు విశ్లేషణ, శిక్ష విధించే రేట్లను పెంచడం వంటి విషయాలపై అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మహిళలపై, చిన్నారులపై జరిగే నేరాలు, మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ప్రధాన చోరీ కేసుల దర్యాప్తులో పురోగతి, మహిళలు, పిల్లలపై జరిగిన నేరాలు, వ్యవస్థీకృత నేర ముఠాలు మరియు మాదకద్రవ్యాల సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆన్నారు. రహదారుల్లో త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ తో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశంలో అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహేమన్, రఘు, సాంబరాజు, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## నానో యూరియాపై రైతులకు అవగాహన కార్యక్రమం




**టేకులపల్లి ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు, ఆత్మా డిపిడి బి.సరిత నానో యూరియా, నానో డిఏపి పై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా ఎకరానికి 500 ఎంఎల్ వాడడం ద్వారా ఒక బస్తా యూరియా వాడకం తగ్గించుకోవచ్చని రైతులకు తెలియజేశారు. రైతులు డ్రోన్స్ ద్వారా యూరియా పిచికారి చేయాలని సులభమైన పద్ధతులు అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రైవేట్ షాప్ లో యూరియా వ్యవసాయ అధికారి సమక్షంలో రూ. 266.50 అమ్మడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏడిఏ జి.లాల్ చాంద్, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఏఈఓ శ్రావణి పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులకు పట్టాలివ్వాలి



**టేకులపల్లి ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం చేపట్టిన భూభారతి పథకం ద్వారా రైతుల భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతుకూలి సంఘం (ఏ ఐ కె యం ఎస్) జిల్లా నాయకులు భుక్య హర్జా డిమాండ్ చేశారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పథకం ద్వారా సర్వే నిర్వహించి సంవత్సరం పూర్తి అయినప్పటికీ, ప్రభుత్వం రైతులకు పట్టాలను ఇవ్వలేదని అన్నారు.

ఆగస్టు 15 వరకు సర్వే అయిన ప్రతి రైతుకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, రైతులకు పట్టాలను ఇవ్వలేదని అన్నారు. తక్షణమే పట్టాలు ఇవ్వాలని, లేకుంటే న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలి సంఘం మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు, నాయకులు భుక్య నర్సింగ్, అనంతోజు చంద్రాచారి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల పేరుతో ప్రభుత్వ భూములను గిరిజనేతరులకు యథేచ్ఛగా దోచిపెడుతున్న మండల తహసీల్దార్



**గుండాల ఆగస్టు 26 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం ఏజెన్సీ ఆదివాసీల జిల్లా అని జిల్లా కలెక్టర్ చెబుతుంటే దానికి విరుద్ధంగా జిల్లా పరిధిలోని గుండాల తహసీల్దార్ 1/70 చట్టాన్ని లెక్క చేయకుండా ప్రభుత్వ భూములలో యదేచ్ఛగా ఇందిరమ్మ గృహాలు గిరిజనేతరులకు కేటాయించడం 1/70 చట్టాన్ని అణిచివేయడమే అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణ బాబు మండల రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రశ్నించారు. నిరుపేదల ఐన ఎంతోమంది ఆదివాసీలు గూడులేక అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని అధికారులు, రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు నివాసం ఉండే హక్కు లేదు అదే ఆర్టికల్ 19 (2) ప్రకారం ఏదైనా వ్యాపారం రీత్యా ఉద్యోగం రీత్యా ఏజెన్సీ ఏరియాలో సాయంత్రం 6 గంటలకు మైదాన ప్రాంతానికి వెళ్లి నివాసం ఉండాలని చెబుతుంటే, అర్హతలేని వలసలు వచ్చిన గిరిజనేతరుల పైన ఇంత ప్రేమ ఏంటని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 52 (%జు%), 114 గ్రామపంచాయతీ నుంచి అనుమతులు మంజూరు చేశారా? భూ- లేఅవుట్ మరియు భవన నిబంధనలు 2002 కింద తక్షణమే చర్యలు తీసుకోవాలని దీనిలో సంబంధిత అధికారులకు ఏమి మతలబు ఉన్నదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. చెరువులో కొంత బాగాన్ని చదును చేసి మరీ ముగ్గు పోస్తుంటే అధికార్లు చోద్యం చూస్తున్నారా? తక్షణమే స్థానిక తహశిల్దార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు చెందవలసిన భూములను, సంక్షేమ పథకాలను గిరిజనేతరులకు వలసలు వచ్చిన వారికి దోసిపెడుతుంటే భవిష్యత్ లో గో బ్యాక్ మైగ్రేటెడ్ నాన్ ట్రైబల్స్ ఉద్యమం ఉధృతం చేస్తాం అని, 1/70 చట్టం పరిరక్షణ పోరు తీవ్ర స్థాయిలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం చేరుకున్న పిడిఎస్‌యు విద్యార్థి పోరుబాట యాత్ర

- పాలకులు మారినా ప్రభుత్వ విద్య అభివృద్ధికి నోచుకోవడం లేదు
- శిధిలావస్థలో ఉన్న భద్రాచలం జూనియర్ కళాశాలకు మరమత్తులు చేపట్టాలి
- పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ

**భద్రాచలం ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి -** తెలంగాణలో పాలక ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ విద్య అభివృద్ధికి నోచుకోవడం లేదని హై స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయి వరకు ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. మంగళవారం చేరుకున్న భద్రాచలంలో విద్యార్థి పొరబాటయాత్ర సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మీటింగ్ కు పి డి యస్ యూ రాష్ట్ర నాయకులు బి.సాయి అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంలో విద్య అభివృద్ధికి 15% నిధులు కేటాయిస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7 శాతానికి మించి బడ్జెట్ ను కేటాయించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, శిధిలావస్థలో ఉన్న పాఠశాల,కళాశాల భవనాలకు మరమ్మత్తులు చేపట్టకుండా, మరుగుదొడ్లు రక్షిత మంచినీటి సమస్య, విద్యార్థులకు కంప్యూటర్ విద్య లేమి, ప్రహరీ గోడల సమస్యలతో మరమ్మతులు చేయాలని కొట్టుమిట్టాడుతున్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సింది పోయి మరింత సంక్షోభంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేస్తుందని అన్నారు.

**పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగెలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ**

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కొత్త మెనూ రూపొందించారు గాని దానికి సంబంధించిన మెనూ ప్రకారం కిరాణం అందించడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిధిలావస్థలో ఉందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన తెలిపారు. అదేవిధంగా భద్రాచలం కేంద్రంగా లా కాలేజ్ ని, ఇల్లందు కేంద్రంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ చరణ్,అబ్దుల్ గని, శ్రావణి, సంధ్య,విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.










## తెల్లవాగు చెరువు తూము మరమ్మతులు చెయ్యాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్

**ములకలపల్లి ఆగస్టు 26 నవభూమి:** తెల్లవాగు చెరువు కుడి కాలువ తూము రిపేరు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పూసగూడెంలో తెల్లవాగు చెరువు సందర్శించి సుమారు 415 ఎకరాలు సాగుకు ఉపయోగపడే తెల్లవారు చెరువు కుడి కాలువ తూము లీకు అయి మూడు రోజులు అవుతున్న ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని, తూము లీకు ద్వారా చెరువులో నీళ్లు మొత్తం వృధాగా పోతున్నాయని, వర్షాకాలం అనంతరం పంటలకు సాగునీరు అందకుండా పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. సుమారు 415 ఎకరాలు ఈ చెరువుపై ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారని, ఇప్పటికే పంటలు వేసినందున వర్షాభావ పరిస్థితులు ఎదురైతే చెరువులో నీరులేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని, వెంటనే సంబంధిత అధికారులు తూమును రిపేర్ చేసి వృధాగా పోతున్న నీటిని ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు మాలోత్ రావుజ, పోడియం వెంకటేశ్వర్లు, తేజావత్ జగ్గు, పులి వెంకటేశ్వర్లు, దుబ్బా వెంకటేశ్వర్లు, రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లి హుండీ చోరీ ప్రయత్నం





**తల్లాడ, నవభూమి, ఆగష్టు 26:** తల్లాడ మండలం లక్ష్మీ నగర్ గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ముత్యాలమ్మ తల్లి ఆలయంలోకి చోరీకి ప్రయత్నించారు. ప్రధాన గేటు తాళం పగలగొట్టి ఉండిను పగలగొట్టే ప్రయత్నం చేసి సాధ్యపడక పోయేసరికి అక్కడ వదిలి వెళ్ళిపోయారు

# హెల్పింగ్ హాండ్స్ తల్లాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు







**తల్లాడ, నవభూమి, ఆగష్టు 26:** తల్లాడ మండలంలో రింగ్ రోడ్డు సమీపంలో ఉన్నటువంటి మదర్ తెరిసా హెల్పింగ్ హాండ్స్, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు తల్లాడ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు కొత్తూరు ఫణి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తల్లాడ ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి ముస్తఫా, మునుకూరు అప్పిరెడ్డి, హాజరై ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అన్నస్ఫూర్తితో మదర్ తెరిసా ఎంతోమందికి సేవలు చేసి ప్రపంచానికే ఒక తల్లిగా ఆమె యొక్క సేవలు చిరస్మరణీయమని. ఆమె ఎంతో మంది అభాగ్యులను కుష్టు రోగులు సైతం అనేక సేవలు చేసి ప్రతి ఒక్క మనిషికి ఆమె ఒక ఆదర్శ ప్రాయంగాతీసుకొని ముందుకు నడవాలి అన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మేడి ఇస్రాయిల్, ఇస్తేపల్లి శ్రీనివాసరావు, పున్నం శ్రీనివాసరావు, గురిజాల నారాయణరావు, గుమ్మా రామకృష్ణ, షేక్ మేహరాజ్, టెంట్ హౌస్ సురేష్, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గణేష్ మండపాల ఏర్పాటులో మున్సిపాల్టీ నిబంధనలు పాటించాలి

- ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ నాగరాజు పిలుపు

**అశ్వారావుపేట టౌన్ ఆగష్టు 26 నవభూమి:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను మున్సిపాలిటీ నిబంధనలు పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అశ్వారావుపేట మున్సిపాలిటీ కమీషనర్ నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడారు. గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ పేరు,ప్రాంతం, ఉత్సవం నిర్వహించు తేదీలు, ఉత్సవ కమిటీ అధ్యక్షుల పేరు,ఫోన్ నెంబర్ తెలుపుతూ ఈ క్రింది నిబంధనలు అనుసరించి తాత్కాలిక అనుమతి మంజూరు పొందాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఎడల ఇట్టి అనుమతి రద్దు చేయబడుతుంది అన్నారు. గణేష్ మండపాలలో ప్లాస్టిక్ పూర్తి నిషేధం ఉంటుందని, మట్టి విగ్రహాల ఏర్పాటును ప్రోత్సహించాలి అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసి వారు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందాలని, విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, సౌండ్ సిస్టం, మైకులను ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ శాఖ వారి అనుమతులు ఉండాలని, డీజే సౌండ్ లకు అనుమతి లేదని,




గణేష్ మండపాల వద్ద బూర మైకుల కు అనుమతి లేదు అని, కేవలం రెండు సౌండ్ బాక్స్ లకు మాత్రమే అనుమతించబడును అన్నారు. బాణాసంచా పూర్తిగా నిషేధించిన ఐనది, అదేవిధంగా గణేష్ మండపాల ఏర్పాటు చేసే కార్యక్రమంలో రోడ్లు బ్లాక్ కావటం,ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి అని,కమిటీ వారిదే పూర్తి బాధ్యత అన్నారు. గణేష్ మండపాల వద్ద ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటర్ డ్రమ్ములు మరియు సాండ్ బకెట్ లను సిద్ధంగా ఉంచుకోవాలి. గణేష్ మండపాల వద్ద రాత్రి సమయంలో కచ్చితంగా ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా కాపలా ఉండాలని,వారి ఫోన్ నెంబర్ లను కూడా తెలపాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని కూడా ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ నిమజ్జనం తేదీ,నిమజ్జనం స్థలం కచ్చితంగా తెలపాలని అన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో రోడ్డు మీద వెళ్ళు అత్యవసర వాహనాలకు తప్పనిసరిగా దారి ఇవ్వాలని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు విజయవంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ





**అశ్వారావుపేట టౌన్ ఆగష్టు 26 నవభూమి:** అశ్వారావుపేట మండలం తిరుమల కుంట వినాయకపురం గ్రామాలలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అశ్వారావుపేట సిఐ పింగళి నాగరాజు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణనాథుడి విగ్రహాలను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ పింగళి నాగరాజు మాట్లాడుతూ అసహజమైన రంగులతో చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 17 ఏళ్లుగా ప్రతి ఏటా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ గొప్ప విషయం అని ప్రశంసించారు. సమాజ హితం కోరే కార్యక్రమాలు చేపడుతున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం సిబ్బందిని సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి శీమకుర్తి రవి కిరణ్, ప్రింట్ మీడియా ప్రతినిధి శీమకుర్తి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, బిర్రం వెంకటేశ్వరావు, ప్రసాద్, మురళి, రాజేష్, పొట్ట రాజులు తో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలనే ప్రతిష్టిద్దాం..పర్యావరణాన్ని రక్షిద్దాం

- పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం
- ఏరియా జిఎం దుర్గం రామచందర్



**మణుగూరు ఆగష్టు 26 నవభూమి ప్రతినిధి:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ ఆధ్యాత్మికత పర్యావరణ పరిరక్షణ ఇవి రెండు రెండు కళ్ళు లాంటివని ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తూనే పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీనికై బుధవారం నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలలో ప్రతి ఇంట్లో కాలుష్య రహిత మట్టి విగ్రహాలనే ప్రతిష్టించుకోవాలని, భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించుకోవాలని ఆయన భక్తులను కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తోపాటు రసాయనిక రంగులు ప్రకృతి ఎంతగానో హాని చేస్తాయని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో



మంగళవారం సాయంత్రం జి ఎం కార్యాలయంలో నిర్వహించిన కాలుష్య రహిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులకు నాయకులకు మహిళలకు ఉద్యోగులకు గణనాథుని మట్టి విగ్రహాలను అందజేశారు. ప్రతి ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా నిరంతరాయంగా భక్తులకు గణనాథుని మట్టి విగ్రహాలను అందజేస్తున్న పర్యావరణ అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాసచారి, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్, డీజీఎం సివిల్ శివప్రసాద్, ఏరియా పర్యావరణ అధికారి జె శ్రీనివాస్, డీజీఎం సి ఫైనాన్స్ మేనేజర్ పి రమేష్, గుర్తింపు సంఘం నాయకులు వై రాంగోపాల్, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, పి ఎ టు జి ఎం ఆర్ రాంబాబు, నాయకులు మేకల ఈశ్వర్, ఎస్ గట్టయ్య, పుల్లారావు, షేక్ అబ్దుల్ రవూఫ్, సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నాసర్ పాషా, గ్రామస్తులు పి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో అలసత్వం కూడదు:

## ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్



**కొత్తగూడెం ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** పాఠశాల విద్యా రంగంలో పలు సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థులు ఉపాధ్యాయుల రోజువారీ హాజరు మెరుగుదలకై ఎఫ్ఆర్ఎస్ ను ప్రవేశపెట్టింది. విద్యార్థులకు ఉచితంగా పలు సౌకర్యాలను కల్పిస్తోంది. ఈ మేరకు వాటి పనితీరు- అమలుపట్ల పాఠశాల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతి నెల క్రమంగా రివ్యూలు నిర్వహించాలని ఆదేశించిన దరిమిలా మంగళవారం కొత్తగూడెం మండల స్థాయి సకల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ రివ్యూ నిర్వహించారు. ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, లైబ్రరీ పుస్తకాలు, సైన్స్ ల్యాబ్ పరికరాలు ఏకరూప దుస్తుల గూర్చి పాఠశాల వారి రివ్యూ నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల రోజువారీ హాజరు, ఎఫ్ ఆర్ ఎస్ నమోదు, లైబ్రరీ పుస్తకాల వినియోగం, మధ్యాహ్న భోజన పథక అమలు, మెనూ నిర్వహణ ఈ నెలలో నిర్వహించిన విద్యా కార్యక్రమాల గూర్చి పూర్తి సమీక్ష నిర్వహించారు. విద్యా రంగంలో అలసత్వం కూడదని, విద్యార్థుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ మండల స్థాయి రివ్యూ సమావేశంలో సకల హెచ్ఎంలు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు, డిఆర్పిలు పాల్గొన్నారు.

# కేటీపీస్, బిటిపిస్, విటిపిస్ ఉద్యోగ సంఘం డైరెక్టర్ ఎన్నికలు

## బరిలో భూక్య వెంకటేశ్వర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభిమానుల వినతి



**బూర్గంపాడు ఆగస్టు 26 నవభూమి:** గత 25 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ కేటీపీస్ 2013లో ఉద్యోగం సాధించి బీఎంస్ యూనియన్ని స్థాపించి వ్యవస్థాపకుడిగా ఉంటూ కార్మికుడిగా పనిచేస్తూ 10 ఆగస్టు 2025న జరిగే కేటీపీఎస్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో జనరల్ విభాగం నుంచి పోటీ చేయుచున్న బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామానికి చెందిన భూక్య వెంకటేశ్వరరావు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను. ఎప్పుడు కార్మికులకు అందుబాటులో ఉంటూ సొసైటీ అభివృద్ధికి కృషి చేసే కొత్త యువ నాయకుని ఎన్నుకోవాలని సొసైటీ సభ్యులు కోరుకుంటున్నారు.

# చంద్ర వెంకటేశ్వరరావుకు తెలుగు తేజం అవార్డు



**ఇల్లెందు ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన చంద్ర వెంకటేశ్వరరావు తెలుగు తేజం- తెలుగు భాషా సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి ని పురస్కరించుకుని ఈ నెల 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో చంద్ర వెంకటేశ్వరరావుకు ఈ అవార్డును అందజేయనున్నారు. తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న ప్రముఖ అంతర్జాతీయ సంస్థ, శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదానోత్సవం చేయనున్నారు. శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ కుమార్ నుండి చంద్ర వెంకటేశ్వరరావు కు ఈ మేరకు ఆహ్వాన పత్రం అందజేశారు

# ఆదివాసీ గిరిజనులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసిన జక్కుల రాంబాబు





**అశ్వారావుపేట రూరల్ ఆగస్టు 26 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో గల కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ చెన్నాపురం కాలనీలో ఉన్న ఆదివాసి గిరిజన మహిళలకు సామాజిక సేవకుడు జక్కుల రాంబాబు దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జక్కుల రాంబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన బిడ్డలకు ఎప్పుడు అవసరమన్నా నా వంతు సహాయం చేస్తూనే ఉంటాను, ఇటువంటి సేవ కార్యక్రమాలు చేసేందుకు అండగా నిలబడు తున్న ప్రజలకు రుణపడి ఉంటాను అని ఆయన తెలియజేశారు. గిరిజన మహిళ మాట్లాడుతూ జోరు వానలో మా కోసం ఎక్కడికి వచ్చి మాకు దుప్పట్లో చీరలు పంపిణీ చేసిన జక్కుల రాంబాబుకి ధన్యవాదాలు ఇప్పుడే కాదు మాకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కరోనా టైంలో కానీ ఇతర ఇతర ఏ కార్యక్రమాలలోనైనా మాకు అండగా ఉండే జక్కుల రాంబాబు ఎప్పుడు చల్లగా ఉండాలి అని వారు తెలియజేశారు

# మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలనే వినియోగించాలి: డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్

**భద్రాచలం ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** వినాయక చవితి పండుగ సందర్భంగా వివిధ రసాయనాలతో కలిపిన నాయక ప్రతిమలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కలుషితం చేయకుండా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలనే భద్రాచలం ప్రజలు వినియోగించుకొని పూజలు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. మంగళవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం అటానమస్ నందు వినాయక చవితి సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్ఈ, సాంస్కృతిక విభాగాల ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీ పోటీలు విద్యార్థులకు చిన్నారులకు మట్టి గణపతులను ఉచిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపల్ శ్రీమతి హవీలా కల్చరల్ క్లబ్ ఇన్చార్జ్ డాక్టర్ కపిలభారతి, ఎన్ఎస్ఎస్ విభాగాల నుండి కిరణ్ కుమార్, సుధాకర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీను, అధ్యాపకులు డాక్టర్ నాగ సమీరా డాక్టర్ రాఘసుమ ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# మణుగూరు ఎక్సలెంట్ హైస్కూల్ విద్యార్థులచే ఎకో ఫ్రెండ్లీ గణేశ విగ్రహాల తయారీ





**మణుగూరు ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మణుగూరు ఎక్సలెంట్ హైస్కూల్ విద్యార్థులచే ఎకో ఫ్రెండ్లీ గణేశ విగ్రహాలు తయారీ చేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా మట్టి విగ్రహాలు వాడితే పర్యావరణానికి హాని కలగదని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటి కాలుష్యం కలిగిస్తాయని తెలుసుకున్నారు. చిన్న వయసులోనే పర్యావరణాన్ని కాపాడే అలవాటు పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.డి. యూసుఫ్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ఎకో ఫ్రెండ్లీ గణేశ, గ్రీన్ ఫెస్టివల్ అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు.

# మహిళలు అందరూ అక్షరాస్యులు కావాలి

## మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మీ

**అన్నపురెడ్డి పల్లి ఆగస్టు 26 నవభూమి:** మండలంలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉల్లాస్ నవ భారత్ సాక్షరతా శిక్షణా కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అన్నపురెడిపల్లిలో ఈ రోజు నిర్వహించటం జరిగింది. ఈ శిక్షణా శిబిరాన్ని మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మీ సందర్శించడం జరిగింది శిక్షకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలములో ఉన్న అందరూ మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా శిక్షణార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు పాఠశాల విద్యా అవకాశం పొందని 15 సంవత్సరాలు,ఆ పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే ఈ ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యం అని మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ అన్నారు. ఈ శిక్షణలో పది గ్రామ పంచాయతీల నుండి పది మంది ఉపాధ్యాయులు, పది మంది స్వచంద సేవకులు (వి ఓ స్)పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జి. రామ్మోహన్, బి. మోహన్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకటేశ్వర రావు, అన్నపురెడ్డిపల్లి ఏ పి ఎం, ఎం. నాగేశ్వర రావు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లు శిరీష, నాగమణి, సి సి ఓ వెంకట రమణ పాల్గొన్నారు.





## మానాల బ్రదర్స్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు వితరణ

### హర్షం వ్యక్తం చేసిన గుండాల ప్రజలు, భక్తులు





**గుండాల ఆగస్టు 26 నవభూమి:** గుండాల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకటేశ్వర్లు - ప్రమీల రాణి దంపతులు గుండాల మండలంలోని 12 గ్రామాల్లో వినాయక ఉత్సవాల నిర్వాణ కోసం 12 గణపతి విగ్రహాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో గణపతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని, గణపతి దేవుడు యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. 12 గ్రామాల ప్రజలకు గణపతి విగ్రహాలు ఉచితంగా వితరణ చేసినందుకాను మానాల వెంకటేశ్వర్లు ప్రమీల రాణి దంపతులను ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మానాల ప్రణీత దంపతులు, తిరుక వల్లూరి వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, కోడూరు శ్యామ్, పిల్లి కృష్ణ, యాసారపు సురేష్, 12 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. విగ్రహాలు వితరణ చేసిన గ్రామాలు గుండాల జిసిసి బాల గణేష్, గుండాల తండా, పోతిరెడ్డిగూడెం, నడిమిగూడెం, పెద్దతోగు, తూరుబాక ఎస్సీ కాలనీ, ముత్తాపురం 2, పడు గోనిగూడెం, నరసాపురం తండా, రోళ్లగడ్డ తండా, కన్నాయిగూడెం, మోదుగుల గూడెం గ్రామాలకు ఉచితంగా వినాయక విగ్రహాల అందజేశారు.

## మణుగూరు ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా



**మణుగూరు ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఈనెల 29న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మణుగూరు ఏరియా లోని సింగరేణి కోల్ మైన్స్ లో పని చేస్తున్నటువంటి ఎస్ఎంఎస్ కంపెనీలో టెక్నీషియన్, ఆపరేటర్స్ ట్రైనింగ్ ఉద్యోగాల కోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎంఎస్ కంపెనీకి చెందిన ప్రతినిధులు నేరుగా విచ్చేసి అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు ఐటిఐ పూర్తి చేసిన ఎలక్ట్రిషన్, ఫిట్టర్,డ్రాఫ్స్ మెన్ సివిల్, సర్వేయర్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్ కోర్సులు పూర్తి చేసిన వారు హాజరు కావాలన్నారు. అదేవిధంగా 18 నుంచి 21 సంవత్సరంలోపు వయసు కలిగిన వారు మాత్రమే అర్హులన్నారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు

## జాతీయ క్రీడా దినోత్సవం - సైక్లింగ్ ర్యాలీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 31వ తేదీ, ఆదివారం నిర్వహించబడుతున్న సైక్లింగ్ ర్యాలీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొనవలిసిందిగా ఎమ్మెల్యేతో పాటు పలువురికి ఆహ్వానం









**పాల్వంచ ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** గత 50 సంవత్సరాల నుండి పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న గణపతి నవరాత్రి మహెూత్సవాలలో పాల్గొనేందుకు స్థానిక ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, కార్పొరేషన్, కమిషనర్ సుజాత, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, టౌన్ ఎస్ ఐ సుమన్ లను, కలిసి బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రతిష్ఠించబోయే వర్తక సంఘం విఘ్నేశ్వర స్వామి వారి పందిరి దగ్గరికి వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు తీసుకొని వెళ్లగలరని ఆహ్వానించడం జరిగిందని వర్తక సంఘం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శెట్టి రాకేష్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉత్సవ కమిటీ జాయింట్ సెక్రెటరీ, ఉప్పల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 :** వినాయక చవితి నవరాత్రి వేడుకల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలను ఏర్పాటు చేసేముందు నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద నుండి ఇంటిమేషన్ పర్మిషన్ తీసుకోవాలన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పునరాలోచన చేయాలి

### పోరాటాలతోనే సమస్యకు పరిష్కారం

### వివక్షతకు తెరదించండి

### ఐజేయు నగర సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 26:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై పునరాలోచన చేయాలని, బ్యూరోక్రసి చట్టసభల ప్రతినిధులతో జర్నలిస్టులను సరిపోల్చటం సరికాదనీ సమస్యకు పరిష్కారం పోరాటాలతోనే సాధ్యమవుతుందని ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ సమావేశం మంగళవారం స్థానిక జడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. యూనియన్ నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్ నారాయణ మాట్లాడుతూ మీడియా రంగంలో వచ్చిన మార్పులు కొన్నింటిని హవ్వానిస్తూనే జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, కనీస వేతన అమలు తదితర విషయాలపై యూనియన్ నేతత్వంలో ఆందోళనలు చేపట్టక తప్పదన్నారు. నివాస స్థలాల పట్ల పాలకులు సరైన రీతిలో స్పందించడం లేదని పంపిణీ చేసే అవకాశం ఉన్న చోట కూడా మోకాలు అడ్డున్నారన్నారనీ, నివాస స్థలాల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు సంబంధించి విద్య, వైద్యానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని హెల్త్ కార్డులు పనిచేయక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ వైద్యం అందించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని అందుకు సిద్ధం కావాలని రామ్ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం వేణుగోపాలరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్ రావు, మహేందర్, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, నగర కార్యదర్శి జనార్ధన చారి, కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామా పురుషోత్తం, శ్రీనివాసరావు, పుసులూరి సత్యనారాయణ, అప్పారావు, ఖమ్మం టీవీ శ్రీనివాస్, రజిని కుమార్ రెడ్డి, మేడి రమేషు, ఉదయ్ భాస్కర్, సింగం జనార్ధన్, రవి, భాను, ప్రకాష్, నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ చేసిన బీజేపీ సీనియర్ నాయకుడు నర్సింగ్ యాదవ్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధి మహంకాళి నగర్‌లో మంగళవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ ప్రోత్సాహంతో బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ అభ్యర్థి నర్సింగ్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ...గణేశ్ నవరాత్రి వేడుకల్లో పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయకులను ఉపయోగించడం మంచిదని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్, విష్ణు, నరసింహారెడ్డి, రఘు, జ్యోతి తదితర స్థానికులు పాల్గొన్నారు.

# ఆదివాసి గొత్తి కోయ మహిళలపై సామూహిక అత్యాచారం హేయమైన చర్య

**అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి**

**బాధితురాలిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి**

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీఏజీఎస్)**




**భద్రాచలం ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** గుత్తి కోయ ఆదివాసి మహిళపై సామూహిక అత్యాచారం చేయడం హేయమైన చర్య అని, అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, బాధితురాలిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం సమావేశం స్థానిక పాల కేంద్రం వద్ద జరిగింది. ఈ సందర్భంగా కుంజా శ్రీనివాస్ మాట్లాడుతూ అమాయకురాలైన గుత్తి కోయ ఆదివాసి గిరిజన మహిళపై జరిగిన అత్యాచార సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఇది సమాజం తలదించుకునే చర్యని, హేయమైన చర్య అని అన్నారు. అత్యాచారం చేసిన దుండగులను తీవ్రంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురైన ఆదివాసి మహిళను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, కావలసిన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రవ్వ సారిక, కుంజా విజయ, కూర ముత్తమ్మ, తెల్లం కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో

## ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ చేసిన రమేష్ రాథోడ్

- మొక్కల ప్రేమికులకు సన్మానం
- అతిథులుగా హాజరైన ములకలపల్లి తాసిల్దార్ భూక్య గన్యా నాయక్
- శ్రీ లక్ష్మి గోల్డ్ షాప్ యజమాని పసుమర్తి రాము




**పాల్వంచ టౌన్ ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** 2010 నుండి మొక్కలు, వినాయక ప్రతిమల పంపిణీని మంగళవారం పాల్వంచ పట్టణ పరిధిలో అక్షయ మోటార్స్ ఎలక్ట్రీకల్ బైక్ షో రూమ్ ముందు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ములకలపల్లి తహసీల్దార్ భూక్య గన్యా నాయక్, రమేష్ రాథోడ్ లచే మొక్కలను ప్రేమించి, విరివిగా నాటే మొక్కల ప్రేమికులు అయినా బాలినేని సత్యనారాయణ గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు, ప్రకృతి ప్రేమికుడు మాలోత్ బాలు, హనుమంతు హరినాథ్ అకౌంట్ ఆఫీసర్ కేటీపియస్, విశ్వామిత్ర చౌహన్ చుంచుపల్లి ప్రకృతి ప్రేమికుడులకు సత్కారం జరిగింది. అలాగే సంస్థ సామాజిక భాధ్యతగా విపరీతంగా సౌండ్ వచ్చే డిజే వాడవద్దు అనీ, శాస్త్రం ఏమి చెప్పిందో దాని ప్రకారం పర్యావరణహిత విగ్రహాలు పెట్టాలని, జీవ వైవిధ్యం కాపాడాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రింద విధంగా 2010 నుండి పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2012లో 500 మొక్కలు, 2013లో 500 మొక్కలు 5000 ప్రతిమలు మరియు పదివేల కరపత్రాలు, 2017లో 1000 ప్రతిమలు, 1000 మొక్కలు. 2016లో 1000 ప్రతిమలు 1000 మొక్కలు, 2017లో 1000 ప్రతిమలు మరియు 1000మొక్కలు, 2018లో 1500 ప్రతిమలు 15 మొక్కలు, 2019లో 1500 ప్రతిమలు, 1500 మొక్కలు. 2020లో వెయ్యి ప్రతిమలు, 1000 మొక్కలు, 2021లో 500 ప్రతిమలు 500 మొక్కలు, 2022లో 1000 ప్రతిమలు, 1000 మొక్కలు, 2023లో 1000 ప్రతిమలు, 1000 మొక్కలు, 2024లో 1000 ప్రతిమలు పూలు మరియు పండ్ల మొక్కల పంపిణీ స్వచ్ఛందంగా చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. అవగాహనా ఉన్నా ఆచరణలో ముందుకు రావట్లేదు అనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి టి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్, శంకర్, గుగులోత్ భద్రు సేవాలాల్ సేన, శంకర్ రాథోడ్, మూడ్ చీర%శీ%జీవి, జయరాం తదితరులు పాల్గొన్నారు






# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

- మెడికల్ ఆఫీసర్లు సబ్ యూనిట్ అధికారులతో ప్రత్యేక సమావేశం
- పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్


**భద్రాచలం ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** ఆదివాసి గిరిజన గ్రామాలలోని పిహెచ్సిలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు మీ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలతో పాటు అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో మెడికల్ ఆఫీసర్లు మరియు సబ్ యూనిట్ అధికారులతో వర్షాకాలంలో ప్రభలే వ్యాధులు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్స్ అధికంగా విజృంభిస్తున్నాయని అందుకు మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది ప్రత్యేక బాధ్యత వహించి పిహెచ్సి కి వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సరిపడా మందులు అందించాలని అన్నారు. అన్ని పీహెచ్సీలలో కుక్క కాటు మరియు పాము కాటుకు సంబంధించిన మందులు అడ్వాన్సా ఉంచుకోవాలని, ఏదైనా గ్రామాలలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకిన వ్యక్తులకు రక్త నమూనాలు సేకరించి వ్యాధి నిర్ధారణ అయితే ఆ గ్రామంలో తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామం మొత్తానికి రక్త నమూనాలు సేకరించి గ్రామంలోని ప్రజలకు సుచి శుభ్రత గురించి అవగాహన కల్పించాలని, ఆ గ్రామంలో తప్పనిసరిగా ఫాగింగ్ చేయించాలని అన్నారు. డెంగు మలేరియా కేసులు గనుక ఉన్నట్లు తెలిస్తే తప్పనిసరిగా మలేరియా అధికారికి డిఎంహెచ్ఓ కి సంబంధిత ఎంపీడీవోకి తెలియజేసి గ్రామపంచాయతీ



సహకారంతో ఆ గ్రామంలో డ్రైనేజీలు పాతకాలపు స్క్రాప్ మరియు చిల్లర దుకాణాలలో నాసిరకం సరుకులు అమ్మకుండా చూడాలని అలాగే ఇంటి చుట్టు పరిసరాలు శుభ్రంగా ఉండేలా గ్రామపంచాయతీ సిబ్బందితో చేయించాలని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మీ పరిధిలో ఉన్న పాఠశాలల్లో ప్రతి మెడికల్ ఆఫీసర్ తప్పనిసరిగా సందర్శించి పిల్లలకు సూచి శుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతివారం మంగళవారం శుక్రవారం ఆ గ్రామంలో పనిచేయుచున్న అధికారులు అంగన్వాడి టీచర్లు మెడికల్ సిబ్బంది ఉపాధ్యాయులు అందరూ కలిసి డ్రై డే పాటించి ఐకమత్యంగా శ్రమదానం చేసుకొని గ్రామానికి శుభ్రం చేసుకునే విధంగా చూడాలని అన్నారు. ఆ గ్రామాలలో ఉన్న గర్భిణీ స్త్రీలు ఎవరైనా ఉంటే వారికి సమయానుకూలంగా వైద్య చకాపులు చేయించాలని నార్మల్ డెలివరీ కొరకు ఏరియా ఆసుపత్రిలో కాకుండా పీహెచ్సీలలో జరిగే విధంగా గర్భిణీ స్త్రీల యొక్క తల్లిదండ్రులను ఆమె భర్తను బంధువులను అవగాహన కల్పించి సాధ్యమైనంతవరకు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించాలని అన్నారు. భద్రాచలం మణుగూరు చెర్ల సిహెచ్సీలలో గైకనాలజిస్టులు అందుబాటులో ఉన్నందున తప్పనిసరిగా నార్మల్ డెలివరీలకే మక్కువ చూపేలా చూడాలని అన్నారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భిణీ



స్త్రీలకు బాలామృతం అలాగే చిన్నారులకు రక్తహీనత కలగకుండా న్యూట్రిషన్ ఆహారం అందేలా చూడాలని ప్రతి మెడికల్ ఆఫీసర్ తప్పనిసరిగా అంగన్వాడి సెంటర్ ను కూడా సందర్శించాలని అన్నారు. సబ్ సెంటర్ల కాని పీఎస్సీలకు కానీ ఏమైనా మరమ్మతులు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని తప్పనిసరిగా చేయిస్తామని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ప్రతి పీహెచ్సీలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని పిహెచ్ కు సంబంధించిన పూర్తి సమాచారం మెడికల్ ఆఫీసర్లకు తెలిసి ఉండాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్లు వర్షాకాలం పోయేవరకు మూడు నెలలపాటు మీరు పని చేసే ఏరియాలో స్థానికంగా ఉండి విధులు నిర్వహించాలని, మీ యొక్క సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు గమనించి హెచ్ సి కి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఏడీఎంహెచ్వో సైదులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చైతన్య, మలేరియా అధికారిని స్పందన, ఎం సి డి ప్రోగ్రాం అధికారి విజయ్ కుమార్, ఇమ్యూనికేషన్ పిఓ తేజశ్రీ టీబి అధికారి కుల రెడ్డి వివిధ పిహెచ్ఎల్ మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



జగతి బి.సి. సమానత్వ సాధన సంక్షేమ సంఘం
సమ భావనల సమైఖ్య వేదిక
న్యాయ బద్ధంగా బీసీలకు రావాల్సిన వాటా సాధించడమే మా లక్ష్యం
రాజ్యాంగం కల్పించిన బీసీ హక్కులు అమలయ్యే విధంగా పోరాటం...
కోయల్‌కర్ రామ్‌దయానంద్
అధ్యక్షులు
షేక్ అబ్దుల్ అజీద్
రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైదరాబాద్
జి. వేణు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్
మారే మురళి కృష్ణ
రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, భద్రాద్రి కొత్త గూడెం
కొత్తపేట సబిత
రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, వరంగల్
వి. రామ్‌రాజ్
రాష్ట్ర కోశాధికారి, నిజామాబాద్
జయుల్‌కుందేకర్ జగదీష్
రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైదరాబాద్
నర్సింగ్ రావు
జాతీయ గౌరవ సలహాదారులు, వికారాబాద్
డిబ్బికర్ శ్రీనివాస్
జాతీయ సలహాదారులు, రంగారెడ్డి
జెఎస్ఆర్ క్రాంతి త్రినేత్రుడు
రాష్ట్ర సలహాదారులు, వరంగల్